నేడు ఆర్‌డిఓ ఆఫీస్ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు పట్టణంలోని పాత ఆర్‌డిఓ కార్యాలయం ప్రాంగణంలో అన్ని హంగులతో నూతన ఆర్‌డిఓ కార్యాలయ భవనానిన ఈనెల 13న రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నారని కలెక్టర్ ఎస్. షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఈ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రులు, జెడ్‌పి ఛైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.

హత్య.. ఆత్మహత్యా.. తేల్చరే..!

బాలిక కేసులో కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపిన బాలిక హత్య కేసుపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. గత నెల 17వ తేదీ 16 సంవత్సరాల బాలిక భవ్యశ్రీ కనిపించడం లేదంటూ పెనుమూరు పోలీసు స్టేషన్‌లో బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. 29వ తేదీ అదే మండలం ఎగువచెరువు సమీపంలోని భూపాల్‌రెడ్డి వ్యవసాయ బావిలో భవ్యశ్రీ శవమై కనిపించింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసును ఆత్యాచారం, హత్య కేసులుగా పెనుమూరు పోలీసులు రిజిస్టర్ చేశారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని భవ్యశ్రీ కేసు మిస్టరీలో ఈ యువకుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేసి ఆ నలుగురు యువకులకు ప్రమేయం లేదని గట్టిగా వాధిస్తున్నారు.

గతనెల 17వ తేదీ నుండీ నేటి వరకు పోలీసులు భవ్యశ్రీది హత్యా.. ఆత్మహత్యా.. తేల్చలేకపోతున్నారు. ఇంత కంటే పెద్దపెద్ద కేసులను గంటల వ్యవధిలో చేధించిన పోలీసులు బాలిక మృతికేసులో ఇంత సమయం ఎందుకు తీసుకుంటున్నారా... అనేది పలు అనుమానాలకు తావిస్తోంది.

కొనసాగుతున్న విచారణ..

గత నెల 20వ తేదీ వ్యవసాయ బావిలో నుంచి బాలిక భవ్యశ్రీ మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అత్యాచారం జరిగిందా.. లేదా...? మృతురాలి వెంట్రుకలు (కుచ్చు)గా ఎందుకు ఊడిపోయాయి...? ఒంటిపై ఏవైనా గాయాలు ఉన్నాయా...? లోదుస్తులు ఎందుకు లేదు. వెంట్రుకలు ఊడి మృతురాలి తల గుండుగా ఎందుకు మారింది. ? కనుగుడ్లు పీకేసిన్నట్లు ఎందుకు ఉబ్బుగా ఉన్నాయి...? ఇవీ భవ్యశ్రీ మృతిపై వ్యక్తమవుతున్న అనుమానాలు. ఈ ప్రశ్నలన్నింటికీ పోస్టమార్టం రిపోర్ట్ వచ్చేంత వరకు ఆగాల్సిందేనంటు గురువారం వరకు పోలీసులు సమాచారం చెప్పలేదు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి గురువారం ప్రెస్‌మిట్ పెట్టి బాలిక భవ్యశ్రీ కేసు వివిధ కోణాలు విచారించడంతో పాటు రిపోర్టుల ఆధారంగా అత్యాచారం జరగలేదని, వెంట్రుకలు ఊడిపోవడం, కనుగుడ్లు ఉబ్బడానికి గల కారణం నీటిలో మూడు రోజులు పాటు ఉండటమేనని రిపోర్టుల ఆధారంగా తేల్చారు. ఎక్కడైనా చంపి బావిలో పడేశారా అనే విషయానికి వస్తే ఎలాంటి ఆధారాలు లేవని, అలాగే బాలిక బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందా... ఎవ్వరైనా బలవంతంగా బావిలో పడేశారా అనే విషయాలను తేల్చేందుకు మరింత సమయం పడుతుందని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసు విచారణ చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాసమూర్తి, దిశ సిఐ బాలయ్య నేతృత్వంలో కొనసాగుతోంది.

భవ్యశ్రీ కేసు విచారణ రిపోర్టులు చూపుతున్న ఎస్పీ రిషాంత్ రెడ్డి

హత్యా... ఆత్మహత్యా..?

బాలిక భవ్యశ్రీది ముమ్మాటికీ హత్యే అంటూ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు కలెక్టరేట్ ముట్టడికి పూనుకున్నాయి. బీసి కులానికి చెందిన బాలికను అత్యాచారం చేసి హత్యచేస్తే ప్రభుత్వం, పోలీసులు కేసును పక్కదారి పట్టిస్తున్నాయంటూ తీవ్రఆరోపణలు చేశాయి. సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడిన భగ్నం చేసేందుకు పోలీసులు శతవిధాలుగా ప్రయత్నం చేసి విఫలమయ్యారు. గతనెల 20వ తేదీ బాలిక శవం వ్యవసాయబావిలో కనిపిస్తే నేటి వరకు అంటే ఈనెల 12వ తేది వరకు హత్య, ఆత్మహత్య అని తేల్చలేకకపోవడంపై ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, బీసి, దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెనుమూరులో చోటు చేసుకున్న బాలిక భవ్యశ్రీ కేసును చేధించేందుకు ఇంకెంత సమయం కావాలంటూ ప్రశ్నిస్తున్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజాసంఘాలు (ఫైల్‌ఫోటో)

బేస్మెంట్ స్థాయి నిర్మాణాలు జరగని ఇండ్లు రద్దు

- రెవెన్యూ రికవరీకి చర్యలు
- అర్హులకు ఈ ఇళ్ల కేటాయింపు : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గత 4 నెలలుగా బేస్మెంట్ స్థాయిలో నిర్మాణాలు జరగని ఇండ్లు రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపిడిఓలను, హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జేసి పి.శ్రీనివాసులు, హౌసింగ్ పిడి పద్మనాభంతో కలసి గహ నిర్మాణ పురోగతిపై మండలాల ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ డీఈ, ఈఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వైఎస్ఆర్ హౌసింగ్ లేఅవుట్‌లో ఇండ్లు మంజూరు కాబడి బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మించి గత 4 నెలలుగా పనులు చేపట్టని లబ్ధిదారుల వివరాలను సేకరించి ఇంటి పట్టా రద్దుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు ఇళ్ల పురోగతిలో స్టేజి కన్వెర్షన్‌లలో పనులు చేయని లబ్ధిదారులతో మాట్లాడి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులు ఆసక్తి చూపని ఎడల ఇంటి పట్టా రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. దీనితో పాటు ఇది వరకు వారు ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి పొందిన ఆర్థికసాయం రికవరీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఆ ఇంటిని అర్హులైన లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ఆసక్తి ఉన్న వారికి కేటాయించి పనులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గహ నిర్మాణ పురోగతికి స్టేజి కన్వెర్షన్ స్థాయిలలో అడ్వాన్స్ రుణం మంజూరు ద్వారా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని, ఈ దిశగా అధికారులు కషి చేయాలన్నారు. మండలాల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రతివారం రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి సమీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమానికి జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు గల సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం ద్వారా లక్ష్యాలను పూర్తి చేయగలమని అన్నారు.

జగనన్న కాలనీల నిర్మాణాలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో డిప్యూటీ సిఎం

నియోజవర్గ అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చిస్తున్న డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిడి నెల్లూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు గురించి గురువారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.షన్మోహన్‌తో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి సమావేశమయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అంశాలు, అభివద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఆర్.పురం జడ్పీటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నబ్బ రెడ్డి, మాజీ జడ్పీటిసి బీరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

13న గుడిపల్లిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యల పరిష్కారానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈనెల 13న గుడిపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని తెలిపారు.

నేడు జాబ్‌మేళా..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పివికెయన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ, డిగ్రీ చదివిన అభ్యర్థులు 18 నుండీ 35 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని ప్రముఖ కంపెనీల్లో అర్హతను బట్టి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

13న టిడ్కో ఇండ్లు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి- పుంగనూరు: పేదలకు అందించేందుకు నిర్మించిన టిడ్కో ఇండ్లను రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 13వ తేదీ శుక్రవారం ప్రారంభించనున్నారు. పుంగనూరు పట్టణానికి సమీపంలోని గూడూరుపల్లి వద్ద నిర్మించిన టిడ్కో ఇండ్లను గురువారం జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ టిడ్కో 1536 ఇండ్లు నిర్మించమని అర్హులైన పేదలందరికీ లాటరీ పద్ధతిలో అందించడం జరిగిందన్నారు. ఈ గృహాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పర్యటన ఏర్పాట్లు అధికారులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ హలీం బాష, బోయకొండ ఆలయ ఛైర్మెన్ నాగరాజారెడ్డి రెడ్డి, మంత్రి వ్యక్తి గత కార్యదర్శి చంద్రహాస్, ఎంపీడీఓ నారాయణ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని నగర మేయర్ ఎస్.అముద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగే ఈసమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

జగనన్న పాలవెల్లువ రెండవ విడత సర్వే...

పాలసేకరణ ప్రారంభించనున్న అమూల్ సంస్థ: కలెక్టర్

అమూల్ పాలసేకరణ సర్వే కోసం అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు: రెండవ విడత జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీన 11 మండలాలలో గల 107 ఆర్‌బికేల పరిధిలో సర్వే నిర్వహించనున్నారని కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జగనన్న పాల వెల్లువలో భాగంగా రెండవ విడత పాలసేకరణ ప్రారంభంపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో పశు సంవర్ధక శాఖ డిడి ప్రభాకర్, జిల్లా డెయిరీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవిచంద్రన్, డిసిఓ బ్రహ్మానంద రెడ్డి, అమూల్ ప్రతినిధి నవీన్, ఎంపిడిఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమ మొదటి విడతలో పైలట్ ప్రాజెక్టు కింద వి.కోట, శాంతిపురం, రామకుప్పం మండలాలలోని 101 గ్రామాలలో ప్రారంభం కావడం జరిగిందని, రెండవ విడత పాలసేకరణకు తవణంపల్లి, ఐరాల, బంగారుపాలెం, బైరెడ్డిపల్లి, పలమనేరు, పూతలపట్టు, కార్వేటినగరం, నగరి, నింద్ర మండలాలలో ఈనెల 13 నుండి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్వే అనంతరం నవంబర్ 4వ వారం నుండి పాలసేకరణ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పాలఉత్పత్తి పుష్కలంగా ఉన్న గ్రామాలలో మెంటర్లు, రూట్ ఇంచార్జ్ లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల ద్వారా ఏఎంసియులను గుర్తించి, భవనాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఎంపిడిఓలకు సూచించారు. ఏఎంసియులలో అవసరమైన సాఫ్ట్‌వేర్‌లను సిద్ధం చేసుకుని పాడిరైతుల వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామస్థాయిలో సిబ్బందితో సెక్రెటరీ, అసిస్టెంట్ సెక్రెటరీలకు శిక్షణ ఇచ్చి ఏఎంసియుల పనితీరుని పర్యవేక్షించాలని డ్వామా పిడి గంగా భవానీని ఆదేశించారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

నాడు- నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలిసి నాడు-నేడు పురోగతి, చైల్డ్ ఇన్ఫో లో నమోదు ప్రక్రియ, జిఈఎస్ సంబంధిత అంశాలపై సమగ్రశిక్ష ఏపిసి వెంకట రమణా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావులతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ.. చైల్డ్‌ఇన్ఫోకు సంబంధించి వాలంటీర్ల సర్వే అయిన తర్వాత జిల్లాకు చెందిన వివరాల మేరకు బడిఈడి పిల్లలందరి వివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే, పాఠశాలలో పూర్తిగా పరిశీలించిన అనంతరం పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. చైల్డ్‌ఇన్ఫోలో నమోదైన వారిలో ఇప్పటి వరకు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న వారు ఒక కేటగిరీ కాగా... చైల్డ్‌ఇన్ఫోలో నమోదు అయి పాఠశాలకు హాజరు కాని వారు మరొక కేటగిరీ కింద గుర్తించి పాఠశాలలకు రాని వారి పూర్తివివరాల నుసేకరించాలన్నారు. నాడు- నేడుకు సంబంధించిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది విధిగా పాఠశాలలను తనిఖీ చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. జిఈఆర్ (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియా) లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలన్నారు.

విద్యాశాఖ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా..

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. గురువారం నగరపాలక సంస్థ పరిధిలో గిరింపేట నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మేయర్ ఎస్.అముద పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఐసీడీఎస్, డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్స్‌లను సందర్శించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ... కుటుంబంలో ప్రతిఒక్కరి ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంటింటికి వైద్యాన్ని తీసుకొచ్చారని, ఇంటి వద్దకే వచ్చి వైద్యపరీక్షలు చేస్తుండడం పేదలకు మేలు జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వైద్య శిబిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సీఎంఎం గోపి, స్థానిక కార్పొరేటర్లు, వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పంటలపై జంట ఏనుగుల దాడి

ప్రజాశక్తి - రామకుప్పం: మండల అటవీ సరిహద్దు ప్రాంతంలో మళ్లీ ఏనుగుల దాడులు ప్రారంభమయ్యాయి. గత రెండు రోజులుగా ఎస్.గొల్లపల్లి గ్రామ పరిసరాల్లో జంట ఏనుగులు సోమశేఖర్, కష్ణప్ప, బీవీ సుబ్రమణ్యం అనే రైతులకు చెందిన వరి పంటను, అరటి తోటను తిన్నంత తిని తొక్కి నాశనం చేశాయి. ఏనుగుల దాడులు కొనసాగుతున్నా వాటి నివారణకు చర్యలు చేపట్టకుంగా ప్రభుత్వం పంట నష్టపరిహారం నామమాత్రంగా చెల్లిస్తున్నారని బాధిత రైతు కుటుంబాలు వాపోతున్నారు. ఏనుగులు అటవీ ప్రాంత గ్రామాల ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయని, ప్రభుత్వం స్పందించి తగిన పంట నష్ట పరిహారంతో పాటు అటవీ చుట్టూ పూర్తిస్థాయిలో కంచే వేసి అడవి జంతువులు గ్రామాల వైపు రాని విధంగా చూడాలి గ్రామస్తులు కోరుతున్నారు.

కష్టజీవులంటే ఎనలేని గౌరవం : భూమన

కరుణాకర్‌రెడ్డికి 'సిఐటియు' అభినందనలు

టిటిడి కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న టిటిడి ఛైర్మన్ భూమన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కార్మికులంటే తనకు ఎనలేని గౌరవమని, వాళ్లకు సేవ చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికినా వెనుకాడే ప్రసక్తే లేదని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. కార్మికులకు వేతనాలు పెరగడంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి అండగా ఉన్నారన్నారు. కార్మికులకు మరింత మెరుగైన జీవితాన్ని ఇవ్వడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తానని చెప్పారు. టిటిడిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచిన నేపథ్యంలో గురువారం సిఐటియు జిల్లా నాయకులు కందారపు మురళి, వందవాసి నాగరాజు, సుబ్రమణ్యం నేతృత్వంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ పై విధంగా స్పందించారు. తాను అనేక ఉద్యమాలు చేశానని, జైళ్లకూ వెళ్లానని, ఉద్యమాలు చేసినంత సులభంగా ఒక్కోసారి పనులు కావన్నారు. టిటిడిలో సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, కార్మికులకు మంచి జరిగేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తానని చెప్పారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ గతంలో ఇస్తున్న విధంగా బ్రహ్మోత్సవ బహుమానం, లడ్డు, వడ కాంట్రాక్టు కార్మికులకు మంజూరు చేయాలని కోరారు. పెంచిన జీతాలను వచ్చే నెల నుంచి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే వేణుగోపాల్, కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. త్యాగ, ఎన్. రఘు, వి బాలాజీ, డీ పార్థసారధి, ఏకాంబరం, ప్రభాకర్, సిద్దు, శివారెడ్డి, గోపీనాథ్, ఉమాపతి, చిరంజీవి, శంకర్, బేబీ, చిత్ర, రుక్మిణమ్మ, ధనమ్మ, ఉష, అమ్ములు, సుభాషిని పాల్గొన్నారు.

డబుల్ డెక్కర్ బస్సు ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డబుల్ డెక్కర్ బస్సును టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, అభినయ రెడ్డి లు గురువారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఎస్.పి.జే.ఎన్.ఎం. క్రీడా మైదానంలో ప్రారంభించారు. అక్కడ నుండి జ్యోతి థియేటర్ కూడలి, టౌన్ క్లబ్, ఎస్వీ యూనివర్సిటీ వరకు వెళ్లి అక్కడ నుండి టౌన్ క్లబ్ కూడలి మీదుగా అలిపిరి, కపిలతీర్థం కూడలి వరకు వెళ్ళి శ్రీనివాస సేతు మీదుగా మామిడి కాయల మండీ వరకు, అక్కడ నుండి తిరిగి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయం వరకు ఈ బస్ లో టిటిడి ఛైర్మన్, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు ప్రయాణించారు. అనంతరం గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఈ డబుల్ డెక్కర్ బస్ ను తిరుపతిలో ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. తిరుపతి నగరం అన్ని విధాలుగా అభివద్ధి చెందుతున్నదని, కౌన్సిల్ ఆమోదంతో ఈ బస్ ను నగరపాలక సంస్థ కొనుగోలు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి అందాలను వీక్షించేందుకు వీలుగా ఈ డబుల్ డెక్కర్ బస్ ను ఏర్పాటు చేశామని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ బస్‌ను నాలుగు మార్గాల్లో నడపనున్నామని అన్నారు. ఈ ఎలక్ట్రిక్ ఏ.సి. బస్ నిర్వహణను పరీక్షించిన తరువాత మరో నాలుగు బస్సులను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ బస్ లో ప్రయాణించడం కొత్త అనుభూతిని కలిగించిందన్నారు.

ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ ప్రధానం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ సర్టిఫికేట్‌లను విద్యార్థులకు అందతజేశారు. కార్యక్రమంలో సత్త్వ ఇన్ఫోటెక్ తిరుపతి మేనేజింగ్ డైరెక్టర్ కుప్పిరెడ్డి, గిరీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల నుండి 40మంది విద్యార్థులు కోర్సు చేశారన్నారు. ఈ కోర్స్ వలన సాఫ్ట్ వేర్ కంపెనీలలో వీరందరికీ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు.

టిడిపి నాయకునికి పరామర్శ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గుండె చికిత్స చేయించుకున్న టిడిపి నాయకుడు నీరజాక్షులురెడ్డిని పలువులు నేతలు పరామర్శించారు. ఇటీవల ఆయన వేలూరు సిఎంసిలోగుండె ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా టిడిపి నేతలు కష్ణమనాయుడు, శ్రీధర్‌యాదవ్, స్వామిదాస్ నియాజ్‌అలీలు గురువారం తూగుంద్రంకి వెళ్లి పరామర్శించారు. అనంతరం తూగుంద్రంలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థి థామస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. వీరితో పాటు నాయకులు జీవరత్నం, నరసింహనాయుడు, శంకర్, వెంకటేష్‌లు ఉన్నారు.

వైసిపి నేత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామకుప్పం: వైసిపి సీనియర్ నేత కుటుంబానికి ఎంపిపి సుబ్రమణ్యం ఆర్థిక సాయాన్ని అందజేశారు. రామకుప్పం మేజర్ పంచాయతీలోని వైసిపి సీనియర్ నేత ఆర్.సి.సుబ్బారెడ్డి బార్య మునిరత్నమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. సమాచార ముందుకున్న చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10 వేల నేతల ద్వారా పంపించారు. కార్యక్రమంలో నాయకులు బాబురెడ్డి, చంద్రారెడ్డి, మురళీకష్ణ, కేశవరెడ్డి తదతరులు ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: విద్యారులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని చిత్తూర్ లైన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని మంగళపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళ విద్యావాణి 24వ సంచిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్, శివప్రసాద్ మాట్లాడుతూ మంగళవాని మాసపత్రిక 24వ సంచికను చిత్తూరు లయన్స్‌క్లబ్ ముద్రణ కార్యక్రమంలో సహాయం అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. చిత్తూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మాస సంచిక వెలువడడంలో ఉపాధ్యాయులు విద్యార్థులు చూపిన చొరవ, రాసిన అంశాలు, గీసిన అందమైన చిత్రాలు ఎంతో బాగున్నాయన్నారు. కార్యక్రమంలో చిత్తూరు లైన్స్ క్లబ్ సభ్యులు ప్రభాకర, సమీర్ ఉపాధ్యాయులు రమాదేవి, సంజీవి, పిల్లారప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి

ప్రజాశక్తి-నగరి: విజయపురం మండలం పోతుల రాజు కండ్రిగకు చెందిన మునస్వామి ఇటీవల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధి సోకడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఆయనకు వచ్చిన వ్యాధి ఆరోగ్యశ్రీ పరిధిలో లేకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఎక్కువ కావడంతో తనకు సాయం అందించాలంటూ మంత్రి ఆర్కేరోజాకు విన్నవించుకున్నారు. సీఎం సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబానికి మంత్రి రోజా రూ.1.60 లక్షలు గురువారం మునస్వామి కుటుంబానికి అందించారు.

కాణిపాక ప్రచార రథానికి పూజలు

ప్రజాశక్తి-నగరి: దేశమ్మ దేవాలయంలో కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ధర్మ ప్రచార రథానికి గురువారం స్థానికులు పూజలు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేణుబాబు, ఈవో రామచంద్ర, అర్చకులు గణేష్ స్వామి, మునిరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య బీమాపై విద్యార్థులు అవగాహన

ప్రజాశక్తి-నగరి: ఆరోగ్య బీమాపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం కళాశాలలో కామర్స్ విభాగం, స్టార్ హెల్స్ ఇన్సూరెన్స్ కంపెనీవారు సంయుక్తంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఎదుర్కొనే రెండు ముఖ్య సమస్యలు విద్య, ఆరోగ్యం అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో అప్పులపాలు కాకుండా చేసే ఉపాయమే ఆరోగ్య భీమా అన్నారు. కార్యక్రమంలో స్టార్ హెల్త్ ప్రతినిధి మోహన్ రెడ్డి, అధ్యాపకులు భాస్కర్, వేణుగోపాల్, గోపి, రెడ్డినాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని పాఠశాల చైర్మెన్ మీనాక్షి, ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ తెలిపారు. గురువారం మోడల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ తరగతి గదులు, హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరితగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ బ్రహ్మానంద రెడ్డిని కోరారు. తరగతి గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మాణంలో వున్న పాఠశాల గదులకు పెయింటింగ్ వేసి త్వరగా పాఠశాలకు అప్పగించాలని కోరారు. అలాగే పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేయాలన్నారు. 10 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. ఆ తరువాత పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షా ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. దీనిని దష్టిలో వుంచుకొని ఇళ్ళలో తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

పగిలిన పైపులు పునరుద్ధరణ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరులో కలికిరి-సోమల ప్రధాన మార్గంలో రోడ్డు పనులు జరుగుతున్న కారణంగా ఇటీవల త్రాగునీటి పైపులైన్లు పగిలలలిపోయాయి. సమస్య గుర్తించిన సర్పంచ్ భాషా మసూద్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. గురువారం పంచాయతీ సిబ్బందితో పగిలిన పైపులైన్‌లను పునరుద్ధరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వైసిపి నాయకులు మెకానిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ బహిరంగసభ

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఈనెల 13న 16వ విడత ఉపాధిహామి సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుధాకర్ ఏపీవో శ్రీనివాస యాదవ్ లు గురువారం ఒక సంయుక్త పట్టణంలో తెలిపారు స్థానిక మండల పరిపాలన భవనంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు హాజరుకావాలని వారు కోరారు

రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

ప్రజాశక్తి-చౌడేపల్లి: రాజనాలబండ హుండీ ఆదాయం రూ.5,94,723లు వచ్చినట్లు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. లక్ష్మినరసింహ స్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో హుండీలను 2022 ఆగస్టు20 నుంచి 2023 అక్టోబర్12 మధ్యకాలంలో భక్తుల నుంచి వచ్చిన కాను కలను లెక్కించగా రికార్డుస్థాయిలో ఆదాయం వచ్చినట్లు వివరించారు. సర్పంచ్ నాగరత్నం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి నివేదికల కార్డుల పంపిణీ



ప్రజాశక్తి-సోమల: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సమ్మేటివ్ టు పరీక్ష ఫలితాలను నిక్షిప్తం చేసిన ప్రగతి నివేదికల కార్డులను పంపిణీ చేసినట్లు ప్రధాన ఉపాధ్యాయులు యల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన ద్వారా విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా సమాధానాలను రాశారని వీటిని మూల్యాంకనం చేసి ప్రోగ్రెస్ కార్డులలో నిక్షిప్తం చేసి విద్యార్థులకు అందజేయడం జరిగిందని తద్వారా తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డు చూపించడం వారికి కూడా చదువులో తమ పిల్లలు ఏ విధంగా ఉన్నారో తెలిసే అవకాశం ఉందని తెలిపారు.

బోయకొండపై బాధ్యతగా మెలగాలి

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ ఆలయ నిర్వహణలో బాధ్యతగా మెలగాలని రాష్ట్ర వైసిపి కార్యదర్శి పెద్దిరెడ్డి నూతన ధర్మకర్తల కమిటికి సూచించారు. ఆలయ కట్టుబాట్లు, నియమాలకు కట్టుబడి నడుచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు పెద్దిరెడ్డిని శాలువలతో సత్కరించారు. బోయకొండ ఆలయ కమిటికి ఎంపిక చేసినందుకు మంత్రి పెద్దిరెడ్డి,ఎంపి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిలకు వారు కృతఘ్నతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పవన్ రాయల్, రాష్ట్ర దశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, నాయకులు కళ్యాణ్‌భరత్, శ్రీరామ్, వరుణ్ హరీష్ రాయల్, జయచంద్ర తదితరులు ఉన్నారు.

మెరుగైన ఆరోగ్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

శాసనసభ్యులు ద్వారక నాథరెడ్డి

సదుం కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారక నాథరెడ్డి

ప్రజాశక్తి-సోమల: ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్యం అందజేయాలన్నదే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అన్నారు. గురువారం సదుం మండలం ఎర్రాతి వారిపల్లెలో కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు గిరీష రెడ్డి, సర్పంచ్ కళావతి, ఎంపీటీసీ శ్రీలత పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని దేవదొడ్డి పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి రెడ్డెప్ప పాల్గొన్నారు. సుమారు 350మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు అపర్ణ, పద్మావతి, గణపతి, విజయ్ చంద్ర, వైసిపి నాయకులు కార్తికేయన్, కోటయ్య, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం, కార్వేటినగరం: కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం సేవలు అందిస్తోందని డిప్యూటి సిఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. గురువారం తయ్యూరు పంచాయతీలో, కార్వేటి నగరం మండలం కొల్లగుంటలో వైద్య శిబిరాన్ని నిర్వహించగా ఆమె హాజరైయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఈ కార్యక్రమం గొప్ప వరం అన్నారు. ఎంపిపి లతబాలాజి, జెడ్పిటిసి రమణ, నాయకులు, మణి, పురందర్, దాము, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండలంలోని మహాసముద్రం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిచారు. వైద్యులు లోహిత్, చెంగల్‌రాయులు ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభ తెలిపారు. శ్రీకాళహస్తిలో ఉమ్మడి జిల్లాల పరిధిలో గురువారం నిర్వహించిన యోగా కాంపిటీషన్స్‌లో 8వ తరగతి చదువుతున్న జ్ఞానకుష్మిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈనెల 28న పశ్చిమగోదావరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి పాల్గొంటుందని సంతోషం వ్యక్తం చేశారు. పలువురు విద్యార్థినిని అభినందించారు.

నగరి: స్కూల్‌గేమ్ ఫెడరేషన్ తరపున నిర్వహిస్తున్న పోటీల్లో భాగంగా మున్సిపల్ పరిధి ఏకాంబర కుప్పం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 14 , అండర్ 17 త్రోబాల్ ఎంపిక పోటీలు గురువారం నిర్వహించారు. ఉత్సాహంగా పోటీలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. అండర్ 14 బాలికల విభాగంలో వాణిశ్రీ, సుకన్య, బాలుర విభాగంలో ఆకాష్, నందకుమార్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్ 17 బాలికల విభాగంలో ఎస్ఎస్ బందా, బాలుర విభాగంలో వి.రాకేష్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గోనున్నారు. ఎంపికైన విద్యార్థులను, పీడీలు మణి, కార్తికేయన్‌లను ప్రధానోపాధ్యాయులు నమశ్శివాయం, ఉపాధ్యాయులు అభినందించారు.

కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపిక

బంగారుపాళ్యం: కబడ్డీ జిల్లా జట్టుకు బాల బాలికలను ఎంపిక చేసినట్టు ప్రధానోపాధ్యాయులు భేరీనాథ్ అన్నారు మండలంలోని గుండ్ల కట్టమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులన కబడ్డి జిల్లా జట్టుకు జూనియర్ విభాగంలో ముగ్గురు ఎంపికయ్యారని నిహారిక పవిత్ర స్వాతి సీనియర్ క్రీడాకారుల్లో నలుగురు ఎంపికయ్యారని బాలురు తరపున హేమంత్ బాలికల జట్లు ధరణిదేవి దాక్షాయ భావన జిల్లా జట్టుకు ఎంపికైనట్టు వారికి కబడ్డీలో నైపుణ్యత నేర్పిన వ్యాయామ ఉపాధ్యాయురాలుని అభినందించారు. ఉపాధ్యాయులు శివరాం సురేష్, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు

కబడ్డీ పోటీలకు ఎంపికైన బంగారుపాళ్యం విద్యార్థులు

నయనం ప్రధానం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కళ్లు దేవుడు ఇచ్చిన వరం అని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహ కల్పించారు. కళ్లను ఆరోగ్యంగా కాపాడుకోవడం కోసం తగిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది అనురాధ, లక్ష్మి, రాజేశ్వరి, జయమ్మ, భారతి, మొబీనా పాల్గొన్నారు.

గుడుపల్లి: ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్బా పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేష్, వైద్యులు ప్రశాంత్, నేత్రావతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వంటలు భేష్

- డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి

వంటలను పరిశీలిస్తున్న కృపాలక్ష్మి

ప్రజాశక్తి-కార్వేటినగరం: కొల్లగుంట గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన పిండి వంటలు బెష్‌గా ఉందని డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి, ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం అంగన్వాడి స్టాల్ ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్యకర్తలు వల్లెమ్మ, ఇజిజ్ఞాన సుందరిని అభినందించారు. కార్యక్రమంలో సర్పం చులు ధనంజయ వర్మ, దివ్య గాంధీ, ధనశేఖర్ వర్మ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ మునికష్ణ, రత్నం మేస్త్రి, సుబ్రహ్మణ్యం, జెసిఎస్ కన్వీనర్ పురందర్, శేషాద్రి, సూపర్వైజర్లు శామిని, ఇందిరా పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు

డిప్యూటి సిఎం నారాయణ స్వామి కుమార్తె కృపాలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కృపాలక్ష్మి, అనిల్ దంపతులకు ఆశీర్వచనలు పలికారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. కొల్లగుంట గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదినాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, శేషాద్రి, దాము, ఆనందరెడ్డి, మురగయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, దేశమ్మ, పవన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలో వైసిపి నాయకులు కృపాలక్ష్మి జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి నాయకులు పాల్గొన్నారు.

స.హ చట్టంతో అవినీతిని నిర్మూలిద్దాం

గంగాధర నెల్లూరు అంబేద్కర్ విగ్రహం వద్ద

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతిని సమాచార హక్కు చట్టంతో నిర్మూలిద్దాం స.హ చట్టం సంస్థ జాతీయ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి అన్నా రు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు చేత పట్టి స.హ చట్టం ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డీకేకుమార్ సంస్థ నాయకులు రామ్‌రాజ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలోని సాయిద్వారక కళాశాలలో సమాచార హక్కు చట్ట సంఘం జిల్లా కన్వీనర్ డాక్టర్ రఘునాథ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం వినియోగించుకొనే విధానాలను వివచిం చారు. సంఘం నాయకులు వెంకటేష్, ప్రభు త్వ అధికారులు అన్వర్‌బాష, రెడ్డెప్పఆచారి, ఏఎస్ఐ తులసీరామ్, హెడ్ కానిస్టేబుల్ బాలకష్ణయ్య ఆర్టీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపేటలో వెలిగిన వీధి దీపాలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సోమల: స్థానిక కొత్తపేట వీధిలో 20 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదంటూ ప్రజాశక్తిలో ఈనెల 11న వార్త ప్రచురితమైనది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సుధాకర్ గురువారం వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించారు. దీంతో సమస్య పరిష్కారమైంది. దీంతో సమస్యపై వార్త ప్రచురించిన ప్రజాశక్తికి పలువురు అభినందనలు తెలిపారు.



మునుపెన్నడూ లేని విధంగా అక్టోబర్ నెలలో భానుడు ప్రకోపం చూపిస్తున్నాడు. 35డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతో మండిపోతున్నాడు. దీంతో పగలంతా జనాలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. వాతావరణంలో మార్పులతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. రాత్రైతే ఉష్ణోగ్రత 22 డిగ్రీలకు పడిపోయి మంచుకురుస్తోంది. ఉదయం 6.30గంటల వరకూ కూడా మంచు కురుస్తోంది. అటు వేడి ఇటు చలితో ప్రజలు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు.

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

టిడిపిని ఆదరించండి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: వచ్చే ఎన్నికల్లో టిడిపి ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఓటర్లను అభ్య ర్థిచారు. గురువారం మండలంలోని అపినపల్లి,పెద్ద వెలగటూరు పంచాయతీల పరిధిలోనికుంబార్లపల్లి, షికారిపాళ్యం, దయ్యా లగడ్డ, అప్పినపల్లి, చిన్నపరెడ్డిపల్లి, దొమ్మరి ఒడ్లు, పెద్ద వెలగుటూరు, సంపల్లి, చిన్న వెలగటూరు, ఓబులాపురం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసు కున్నారు. పర్యటనలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచి స్థానం కల్పించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. అప్పినపల్లికి చెందిన వైకాపా నేతలు అమరనాథరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. మండల నాయకులు ఆనంద్‌కుమార్, రామకష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి-గంగవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే వెంకటే గౌడ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజలతో మమేకమైయ్యారు. సాయి గార్డెన్ సిటి వాసులు రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నూతనంగా నిర్మించిన గంగవరం, మేలుమాయి సచివాలయ భవనాలను ఆయన ప్రారంభించారు. ఇప్పటి వరకు రూ5.17కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, పార్వతి, చంద్ర, జయరామ్, గోవిందప్ప,సోమసుందర్ రెడ్డి, బాలకష్ణ పాల్గొన్నారు.

స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా అనిత

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మహదేవమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మహదేవమ్మ మాట్లాడుతూ 2023 - 24 విద్యా సంవత్సరంలో 1076 మంది విద్యార్థినులు డిగ్రీలో అడ్మిషన్ పొందారని, 700 మంది హాస్టల్ సీట్లు పొందారన్నారు. ఎస్వీ యూనివర్సిటీ పరీక్షా ఫలితాల ఆధారంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని కే.అనిత, బీఎస్సీ, స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారన్నారు. మార్కుల ఆధారంగా ఆఫీస్ బేరర్స్ ని ఎంపిక చేశామన్నారు. ఈఓ ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి, డీఈవో డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి సహాయ సహకారాలతో స్వయం ప్రతిపత్తి సాధనకు కషి చేస్తున్నామని తెలిపారు. టిటిడి డిఇఒ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో 34 విద్యాసంస్థలు నడుపుతున్నట్లు చెప్పారు. ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ మొదలైన వాళ్లందరికీ ప్రతిభా అవార్డులు ఇచ్చామన్నారు. మహాజాబ్‌మేళా నిర్వహించగా 190 మంది ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇన్‌ఛార్జి డాక్టర్ సి.భువనేశ్వరి దేవి, వార్డెన్ డాక్టర్ విద్యుల్లత, డాక్టర్ భద్రమణి పాల్గొన్నారు.

సంస్కారం నేర్పే దేవాలయం కళాశాల

సంస్కారం నేర్పే దేవాలయం కళాశాలని వక్తలు ఉద్ఘాటించారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమంలో జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహదేవమ్మ అధ్యక్షత వహించారు. టిటిడి డిఇఒ ఎం.భాస్కర్‌రెడ్డి, విజిలెన్స్ డిఎస్‌పి శివానంద కిషోర్, విశ్రాంత తెలుగు విభాగాధిపతి డాక్టర్ డిఎం ప్రేమావతి తదితరులు పాల్గొన్నారు

సంస్కృత విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు

క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయలోని శ్రీపరమాచార్య శాస్త్రపరిరక్షణ కేంద్రం, కేరళ రాష్ట్రంలోని కాలడీ నగరంలో ఉన్న శ్రీశంకరాచార్య సంస్కృత విశ్వవిద్యాలయంలోని శ్రీశంకరాచార్య అంతర్జాతీయ అధ్యయన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో వేదాంతం, వ్యాకరణం, మీమాంస, న్యాయ, సాహిత్య శాస్త్రాలలో ఉన్నటువంటి వివిధ అంశాలపై జాతీయ వాక్యార్థ సంగోష్ఠి ప్రారంభోత్సవం ఆచార్య రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో గురువారం ఉదయం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ రాష్ట్రంలోని కాలడీలో ఉన్న శ్రీశంకరాచార్య సంస్కృత విశ్వవిద్యాలయంలోని శ్రీశంకరాచార్య అంతర్జాతీయ అధ్యయన కేంద్రం యొక్క డైరెక్టర్ ప్రొ.శ్రీకలా నాయర్ విచ్చేసి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం యొక్క వైస్ చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తితో కలిసి జ్యోతిప్రజ్వలనం చేశారు.

నవజీవన్‌లో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

క్యాంపస్ : తిరుచానూరు రోడ్డులోని నవజీవన్ వృద్ధాశ్రమంలో శాలిని ప్రథమ వర్థంతి పురస్కరించుకుని గురువారం వృద్ధులకు వస్త్రాలను పంపిణీ చేశారు. శాలిని తల్లి నిర్మల రాయల్స్ ఆర్థిక సాయంతో ఈ వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఏర్పాటై 16 మాసాలే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకూ 42కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శాలిని సోదరులు సుధీర్‌బాబు, వెంకటేష్, పెద్దమ్మ మునిలక్ష్మి, సరోజమ్మ పాల్గొన్నారు.

కంటి చూపుపై అవగాహన పెంచుకోవాలి

నాయుడుపేట : ప్రపంచ దష్టి దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం పెసల జయరాజు గోపాల్ ఆధ్వర్యంలో నాయుడుపేట లోని బాలుర ఉన్నత పాఠశాల నందు కంటి చూపును మెరుగుపరుచు కొనేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నాయుడుపేట ప్రముఖ కంటి వైద్య నిపుణులు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్. గోపినాథ్ కంటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమ సుధాకర్, రోటరీ క్లబ్ కార్యదర్శి ఎన్.రామమోహన్, హెచ్. సుబ్రమణ్యం, బి. సుబ్రమణ్యం, హరిబాబు, లక్ష్మీ నారాయణ, శంకర్ లాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2023 క్రికెట్ వరల్డ్ కప్ ఫేవరెట్ ఇండియానే

ప్రజాశక్తి -తిరుపతి సిటీ ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న పురుషుల క్రికెట్ ప్రపంచ కప్ 2023 ఫేవరెట్ ఇండియా నే అని థమ్స్ అప్, కోకో కోల కంపెనీ సీనియర్ కేటగిరి డైరెక్టర్ టిస్ కాండేనే తెలిపారు. టీమిండియాను మరింత ఎంకరేజ్ చేయడంలో భాగంగా ప్రముఖ హీరో షారుఖ్ ఖాన్ తో కలిసి థంప్సప్ కంపెనీ ఓ లఘు ఫిల్మును రూపొందించింది. ఆ లఘు ఫిలిం విడుదల సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం స్వదేశంలో జరుగుతున్న వరల్డ్ కప్ లో టీం ఇండియా ఫేవరెట్ గా బరిలో దిగడం సంతోషకరమన్నారు. వారిని మరింత ప్రోత్సహించేందుకు, థమ్సప్ ప్రియుల మద్దతును కూడగట్టేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సుకేష్ నాయక్ పాల్గొన్నారు.

ఏపీజిబి సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ పట్టణంలోని డి.ఆర్.డబ్ల్యు కళాశాలలో ఉన్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ గురువారం పట్టణంలోని శివాలయం వీధిలో ఆర్థిక , సాంకేతిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. బ్రాంచ్ మేనేజర్ దివ్య తేజ మాట్లాడుతూ బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు , పొదుపు పథకాల పై అవగాహన కల్పించారు. అనంతరం బ్యాంక్ సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది సాయి , షాలిమ , గురు స్వామి పాల్గొన్నారు.

చట్టాల పటిష్టతతోనే బాలికల సాధికారిత

తిరుపతి టౌన్ : చట్టాల పటిష్టతతోనే బాలికల సాధికారత సాధ్యమని పి.అమర్‌నాథ్ అన్నారు. అన్నారావు సర్కిల్ దగ్గర శ్రీనివాసపురం ఎస్టీ కాలనీలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం పరివర్తన సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. బాలబాలికలకు సమాన అవకాశాలు కల్పించాలని, కుటుంబంలోనూ, సమాజంలోనూ బాలికల పట్ల చిన్నచూపు చూడరాదన్నారు. ఈ కార్యక్రమంలో పి.కిరణ్, ఎం.వెంకటేష్, ఈ.మారమ్మ, జి.వెంకటమ్మ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No.885 of 2019

Between:
P.Kanthamma and another ...Petitioners
And:
D.Rathnam(died) and others ...Respondents

NOTICE TO THE R3 & R5

To
R3.Smt Kalavathi,
W/o Balakrishna, Gandlapalli Village, Chittoor Town and district,
R5) Smt Manjula, W/o K.Kishore
D.No.10-3-311/3/2,Kousali Hills, Road No.2, Masheb Tank, Hyderabad. Presently at Ganganapalli Village, Chittoor Town and District

Madams, Please take notice that the petitioners filed the above I.A.No.66 of 2022 to condone delay the filing LR application, I.A.No.67 of 2022 to set aside the abatement order and I.A.No.68 of 2022 to bring you and other LRs of the deceased 1st Defendant namely D.Rathnam as parties to the suit. The said IAs are posted to **06-11-2023** for your appearance. Therefore,you please be appear before the above court on 06-11-2023 at 10-30 A.M either by you personally or through your Advocate and file your objections if any, otherwise, the matter will be decided ex-parte according to law.

Sd/-U.SESHADRI NAIDU
Advocate for Petitioners
Chittoor, Date. 11-10-2023

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.NO. 102 / 2017

BETWEEN :
Jagannadha Naidu .....Plaintiff
And :
Mohan Naidu & others .....Defendants

SUIT SUMMONS TO 13th DEFENDANT

To
B. Rupa, W/o. Ramesh Naidu,
D/o. Mattipi Bhaskar Naidu,
Residing at Vedagiripalle Village & Post,
Irala Mandal, Chittoor District.
Sir / Madam,

Please take notice that the plaintiff herein has instituted a suit against you and the Hon'ble court hereby summoned you to appear before this Hon'ble court either in person or through the advocate with suitable instructions able to answer all material questions relating to the suit on 06-11-2023 at 10.30 am. Without fail, failing which the matter will be decided exparte.

S. KRISHNAMA NAIDU,
Advocate - Chittoor.